

# సూర్య


నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 27 అక్టోబర్ 2025 3 పేజీలు

సూర్య 19వ వసంతంలోకి


# స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన రద్దు






## - రేవంత్ సర్కార్ నిర్ణయం
## - స్థానిక ఎన్నికల్లో కొత్త అవకాశాలు
## - స్థానిక రాజకీయాలపై ప్రభావం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం జరిగిన కేబినెట్ భేటీలో స్థానిక సంస్థల (లోకల్ బాడీ) ఎన్నికల్లో ఒక కీలక నిర్ణయం తీసుకోవడం జరిగింది. గతంలో ముగ్గురు పిల్లలు సంతానం ఉన్న అభ్యర్థులు సర్పంచ్ ఎన్నికల్లో పాల్గొనడానికి అనర్హులుగా ఉండేవారు. అయితే, ఈ నిబంధనను రద్దు చేయడం ద్వారా వీరికి కూడా పోటీ హక్కు కల్పించడం చట్టపరంగా ఆమోదించబడింది. ఇప్పటి వరకు ముగ్గురు పిల్లలున్న అభ్యర్థులు పోటీకి అర్హత లేని కారణంగా తమ రాజకీయ ప్రతిభను ప్రజా మద్దతు పొందించే అవకాశాన్ని కోల్పోయేవారు. కొత్త నిర్ణయం ప్రకారం, వారు కూడా ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. 2లో

# నింబాచలానికి బ్రహ్మోత్సవ శోభ

## - నేడు కొండకేగనున్న శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఉత్సవ మూర్తులు
## - నేటి నుండి లింబాద్రి గుట్ట బ్రహ్మోత్సవాలు

2లో

**సూర్య, భీమ్‌గల్**

భీమ్‌గల్ మండల కేంద్రంలోని లింబాద్రి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. 'నిమ్' అంటే వేప చెట్టు అని అచలము అంటే కొండ అని అందుకే ఈ క్షేత్రం పేరు నింబాచల క్షేత్రంగా పేరుగాంచింది. రెండు అంతస్తుల మేడ లాగా కనిపించే కొండపై గర్భగుడిలో నారాయణలు కొలువై ఉన్నారు ఈ క్షేత్రాన్ని 'దక్షిణ బద్రి నాథ్'గా పిలుస్తారు. ప్రతి సంవత్సరము కార్తీక మాసంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ బ్రహ్మోత్సవాలను తిలకించడానికి రాష్ట్ర నలుమూలల నుండి పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర చత్తిస్గడ్ కర్ణాటక నుండి ప్రజలు తండోపతండాలుగా తరలివస్తారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన భీమ్‌గల్ మండలంలోని లింబాద్రి గుట్ట. ఈ గుట్టపై శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభయ్యాయి. (మిగతా 2లో)



# వామ్మో...బౌ...బౌ.... భయం...భయం



**సూర్య వేల్పూర్ 02**

వేల్పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో వీధి కుక్కలు సంచరిస్తుండడంతో ఎప్పుడు ఎవరికీ ఆపద ముంచుకొస్తుందని ప్రజలు భయంతో ఉన్నారు. గ్రామాల్లో కుక్కల సంఖ్య తీవ్రంగా పెరిగిపోయింది. కుక్క కాటు వల్ల ప్రస్తుత పరిస్థితుల్లో రేబిస్ వ్యాధి తీవ్రంగా ప్రబలడంతో ప్రజలు భయాందోళన గురవుతున్నారు. పెద్దవారు వీధుల్లోకి వస్తే కనీసం వాటిని నిలువరించే అవకాశం ఉంది. కానీ చిన్నపిల్లలు పాఠశాలకు వెళ్లేటప్పుడు లేదా బయట ఆడుతున్న సమయంలో కుక్కలు దాడి చేయడంతో పిల్లలను కాపాడే నాథుడు కరువయ్యాడు. కుక్క కరిచిన వెంటనే ప్రభుత్వాసుపత్రులతో చికిత్సకు వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నప్పటికిని వీధి కుక్కలు కరవడం వల్ల పిల్లలకు రేబిస్ వ్యాధి ప్రబలి మరణిస్తున్నారు. గ్రామాల్లో పంచాయతీ శాఖ ద్వారా లేదా వేరే శాఖలను అనుసంధానం చేసుకొని కుక్కలను నిలువరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పల్లెటూరులో ఇంటి వద్ద కుక్కలను పెంచుకోవడం చాలా అరుదు కానీ వీధి కుక్కలు స్వైర విహారం చేసి ప్రజలపై దాడులు చేయడంతో వాటి ద్వారా వస్తున్న వ్యాధులను అరికట్టడానికి ఎలాంటి చర్యలు లేవు. ఇటీవల కాలంలో లక్కోర, పోచంపల్లి, పడగల్, తదితరు గ్రామాలలో వీధి కుక్కలు కలవడంతో చాలామంది గాయాలపాయలై బతుకు జీవుడా అంటూ మృత్యువు నుండి బయటపడ్డారు. రేబిస్ వ్యాధిపై సంబంధిత శాఖలు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టుగా ప్రమాదం ముంచికొస్తే గాని సంబంధిత శాఖలో చలనం లేనట్టుగా కనిపిస్తుంది. బాల్కొండ మండలంలో కుక్క కరవడంతో ఒక చిన్నారి చికిత్స పొందుతూ రేబిస్ (మిగతా 2లో)

# స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన రద్దు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రేవంత్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలలో విశేష స్పందనను సృష్టిస్తోంది. ముగ్గురు పిల్లలున్న ఆశావహులు కూడా ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ చట్టపరమైన మార్పు స్థానిక రాజకీయాల్లో పోటీని విస్తరింపజేస్తూ, మరింత మంది నాయకులకు ప్రజా సేవలో పాల్గొనే అవకాశం కల్పిస్తుంది.రాజకీయ విశ్లేషకులు ప్రకారం, ఇది స్థానిక పాలనలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ దిశలో ఒక గొప్ప ముందడుగు. ఎల్లప్పుడూ పరిమితి కారణంగా రాజకీయాల్లో ప్రవేశించలేని వ్యక్తులు కూడా ఇప్పుడు పోటీకి సిద్ధమవుతున్నారు.ఈ నిర్ణయం తెలంగాణలో స్థానిక రాజకీయాల్లో గణనీయమైన మార్పును తీసుకురాగలదు. ముగ్గురు పిల్లలున్న అభ్యర్థులు పోటీ చేయడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మరింత ప్రత్యక్ష ప్రతినిధులను ఎంచుకునే అవకాశాలు పెరుగుతాయి. ఇది ప్రభుత్వ పాలనలో పారదర్శకత, సామూహిక నియంత్రణను పెంపొం దించడంలో సహాయ పడుతుంది. వీటితో స్థానిక ఎన్నికల్లో పోటీ విస్తృతమవడం, ప్రజా సమస్యలపై మరింత స్పందన, నూతన నాయకుల రాకతో ప్రజా సేవా దిశలో కొత్త బలాన్ని అందించగలదు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఈ నిర్ణయాన్ని సానుకూలంగా స్వీకరించి, స్థానిక రాజకీయాల్లో మరింత భాగస్వామ్యం కోరుతున్నారు. ముగ్గురు పిల్లలున్న కొత్త అభ్యర్థులు తమ ప్రజా సేవా ఆశయాలను



అమలు చేయడానికి ప్రోత్సాహాన్ని పొందుతున్నారు. పలు రాజకీయ వర్గాలు ఈ నిర్ణయాన్ని ప్రజాస్వామ్య, సమానత్వ దిశలో ముందడుగుగా చూస్తున్నాయి. రేవంత్ సర్కార్ తీసుకున్న ఈ కొత్త మార్పు స్థానిక స్థాయిలో ప్రజల పాలనలో మరింత భాగస్వామ్యాన్ని, నూతన ప్రతిభలకు అవకాశాన్ని కల్పించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో స్థానిక రాజకీయాల పరిపాటిని మారుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నింబాచలానికి బ్రహ్మోత్సవ శోభ

**సూర్య, భీమ్‌గల్**



పాత అంగడిబజారులో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయం నుండి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో మంగళవాయిద్యాలు, మేళతాళాలతో భక్తులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గోవింద గోవింద నామ స్మరణలతో డప్పు వాయిద్యాలతో కరతాళధ్వానాల మధ్య ఊరేగింపుతో బ్రహ్మోత్సవాలను మెదలు పెట్టారు.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఆదివారం ఉదయం 8 గంటలకు ఆలయ ధర్మకర్త నంబి లింబాద్రి ప్రారంభిం చారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారు నిత్య బ్రహ్మోత్సవ ఆరంభం సందర్భంగా క్షేత్ర దేవి అయిన శ్రీ చండికా దేవికి (పేదగంటి ఎల్లమ్మ తల్లి)కి సారే సమర్పణ కార్యక్రమం ఆదివారం ఉదయం నిర్వహించారు. గర్భలయం నుండి ఎల్లమ్మ గుడి వద్దకి బయలుదేరిన వారికి దారికి ఇరువైపుల మహిళలు నెత్తిన బోనాలను ధరించి మంగళ హారతులతో నడిచారు.భక్తి పారవశ్యంతో భక్తులు స్వామి వారిని ఆదివారం దర్శించుకున్నారు. సోమవారం గుట్టపైకి చేరుకోవడంతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలు ప్రారంభమవుతాయి.బ్రహ్మోత్సవాల సందర్భంగా గత వారంలో ఏసిపి ఆధ్వర్యంలో గుట్ట పరిసర ప్రాంతాలను పరిశీలించారు సిఐ సత్యనారాయణ గౌడ్ ఎస్సై కె సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు పరేడ్ నిర్వహించి భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు నవంబర్ 7వరకు జరుగుతాయి. అక్టోబర్ 27న సోమవారం సాయంత్రం స్వామి వారు కొండపై చేరుకుంటారు.

**- నేటి నుంచి శ్రీవారి ఉత్సవాలు**

శ్రీవారి బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి.సోమవారం సాయంత్రం 1 గంటలకు గ్రామాలయం నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాలు కొండకు బయలు దేరుతాయి. రేపు దీపారాధన, రక్షాబంధనము, మృత్సంగ్రహణము, అంకురార్పణము, గరుడపటాధివాసము, 29 న ధ్వజారోహణము 30న శ్రవణప్రయుక్త క్షీరాభిషేకము, విష్ణుపంచకము శ్రీవారి ఎదుర్కోలు 31న శ్రీవారి లక్ష్మీనరసింహుని కల్యాణము (మధ్యాహ్నం12.30 గంటలకు) 2న సర్వేశాం ఏకాదశి, ఏకాక్షరి హవనము, గరుడసేవ, 3న 11 గంటలకు కొండ ప్రదక్షిణము, 4న సీతానగిరిపై శ్రీలక్ష్మీ నరసింహులకు డోలారోహణము, 5న శ్రీవారి రథభ్రమణము (జాతర), 6న శేష హెూమం చక్రతీర్థం వ్యాస పూజ పూర్ణాహుతి 7న శ్రీవారికి స్నపనతిరుమంజనము, చక్రతీర్థము, బలి ప్రధానం కొండపల్లి పుష్కరిణిపై డోలోత్సవం రాత్రి 7గంటలకు పుష్పయాగము, దేవతోద్వాసనము, ధ్వజావరోహణము, ఉద్వాసన, పుష్కరిణిపై డోలోత్సవం, సాయంత్రం శ్రీవారు గ్రామాలయానికి విచేయుట, అశ్వవాహనముపై గ్రామాలయమునకు ఊరేగింపు, సప్తావరణపూజతో ఉత్సవ సమాప్తి ఉంటుంది. దీంతో స్వామి వారు గుట్ట పైనుండి మండల కేంద్రంలోని పాత అంగడిబజారులో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి చేరుకోవడంతో ఉత్సవాలకు ముగింపు ఉంటుంది.



# వామ్మో బౌ... బౌ... భయం... భయం...

**సూర్య వేల్పూర్**

వ్యాధితో మరణించింది. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లినప్పటికీ కుక్కల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిన అంశం. ఈ రేబిస్ వ్యాధి రావడం వల్ల కుక్కల లో ఉన్న లిసా వైరస్ అనే ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఈ వైరస్ కలిగిన జంతువులు మానవుని కరవడం ద్వారా వాటి లాలాజలంతో సంక్రమించడానికి ఎక్కువ అవకాశం ఉంది.కుక్కలు కాటు వేయడం గీతాలు పెట్టడం వల్ల సాధారణంగానే పరిగణించి దాన్ని పట్టించుకోకపోవడంతో ప్రాణాల మీదికి వస్తుంది. మొదటగా జ్వరం తలనొప్పి వాంతులు అలసట కాటు వేసిన దగ్గర దురద లేక మంటలు ఏర్పడతాయి. వ్యాధి ముదిరిన అనంతరం మానసిక రుగ్మతలు హైడ్రోఫోబియా, కంగారు లేదా భయం, పక్షవాతం వంటి కందరాల బలహీనత మూర్ఛ వ్యాధులు వస్తాయని నిపుణులు చెప్తున్నారు. కనీసం ప్రభుత్వం స్పందించి వీధి కుక్కలకు టీకాలు వేసి ప్రజలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రాణాలు పోతే గాని అధికారుల్లో చలనం రాకపోవడం ప్రజలకు ఒకింత అసహనం ఏర్పడుతుంది. దీని చికిత్స కొరకు మందులను అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది .రేబిస్ వ్యాధి లక్షణాలు రావడంతో చికిత్స చేయడం చాలా కష్టమైన పని కావడం ప్రాణాంతకం కూడా కుక్క కాటు వేసిన వెంటనే చికిత్స చేసుకోవడం చాలా ముఖ్యం. కరిసిన వెంటనే గాయాన్ని సబ్బుతో శుభ్రం చేసి వైద్యులను సంప్రదించి తీసుకున్నట్లయితే వ్యాధిని నివారించే అవకాశం ఉంది. ఏది ఏమైనా అప్పటికిని అధికారుల అలసత్వం వల్ల కుక్క కాటు తో మరణం అనేది సిగ్గుచేటుగా చెప్పవచ్చు.



## అదృష్టం ఎవరిని వరించునో !
## ఆ లక్కీ నెంబర్ ఎవరిదో !!

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లాలో నేడు వైన్ షాప్ లకు కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా తీయబడును. వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి జిల్లాలో 49 వైన్ షాపుల్లో గాను 1502 అప్లికేషన్స్ రావడం జరిగింది. గత కొన్ని రోజులుగా వైన్ షాప్ ల టెండర్లు రిజర్వేషన్ ప్రకారం పూర్తి చేయడం జరిగింది, సోమవారం రోజున సిరిసిల్ల రోడ్డులోని ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌లో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రతి వైన్స్‌కు ఒక టోకెను లాటరీ పద్ధతిలో అందరి సమక్షంలో కలెక్టర్ చేత తీయబడునని ఎక్సైజ్ సూపరింటెండె హనుమంతరావు ఒక ప్రకటనలు తెలియజేశారు. అందరూ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఎక్సైజ్ నియమ నిబంధనలు పాటించాలని తెలియజేశారు. ఆశావాహులు ఆశతో అదృష్టం ఎవరిని వరించినోని ఎదురుచూస్తున్నారు.

## కొత్త సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నేడే ప్రారంభోత్సవం

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలో నేడు సోమవారం రోజున నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయం కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర లో నూతన భవనాన్ని నిర్మించడం జరిగింది, పాత రాజంపేట లో ఉన్నటువంటి ప్రస్తుత సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సోమవారం రోజున నూతన భవనంలోకి మార్చడం జరుగుతుందని, నేడు ప్రారంభోత్సవం జరుగునని సబ్ రిజిస్ట్రార్ కృష్ణ య్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయము ప్రారంభోత్సవంకు అన్ని రంగాల వ్యాపారస్తులు స్థిరాస్తి వ్యాపారస్తులు కావాలని కోరారు.

## చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి మల్లిని రమేష్(35) అనే వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. రమేష్ మద్యానికి బానిసగా మారడంతో అతని భార్య సంవత్సరం నుండి పుట్టింటి వద్ద ఉంటుంది. ఈ క్రమంలో మద్యానికి బానిసగా మారిన రమేష్ జీవితంపై విరక్తి చెంది శనివారం రాత్రి మద్యం సేవించి గ్రామ శివారులోని ఆపారం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మృతుడికి అనిలా, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు

## జూదం ఆడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు

**- లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్**

**సూర్య,లింగంపేట్**

జూదం ఆడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్ జూదరులకు హెచ్చరించారు.ఆదివారం పక్క సమాచారంతో లింగంపేట్ మండలంలోని బాణాపూర్ గ్రామ శివారులో చిత్తు బొత్తు ఆడుతున్న స్థావరంపై మెరుపు దాడి చేసి 8 మందిని అరెస్ట్ చేసారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చిత్తు బొత్తు ఆడితే ఆర్థికంగా నష్టపోయి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని వారికి సూచించారు.వారి నుండి 5 ద్విచక్ర వాహనాలు,5 చరవానులు, 3400/- నగదు పట్టుబడినట్లు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య రాజంపేట**



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరికి పైగా పిల్లలు ఉన్నవారికి పోటీ నిషేధం ఉన్న నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం తొలగించింది. ఈ నిబంధన రద్దు కోసం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు మరియు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లను కలిసి విజ్ఞప్తి చేయడం వల్ల ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రజలు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సల్మాన్, అర్గొండ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ మహా క్షేత్రంలో అన్నప్రాసన అక్షరాభ్యాసం

**సూర్య కామారెడ్డి టౌన్**



శ్రావణమాసం శుక్లపక్షం పంచమి కావడంతో ఆదివారం రోజున భారీ సంఖ్యలో శ్రీ సరస్వతి మహా క్షేత్రంలో అక్షరాభ్యాసం అన్నప్రాసన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు చిన్నారులు పాల్గొనడం, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం, భక్తులకు కావలసిన సౌకర్యాలను కల్పించడంలో ఆలయదాత విఠల్ గుప్తా నారాయణరెడ్డి సిద్ధ గౌడ్ మహేష్‌తో పాటు పూజారులు దత్తు రావు, పాండే పాల్గొన్నారు.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్**

**సూర్య కామారెడ్డి టౌన్**



అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసి ముద్దయి రైతుల కష్టార్జిత పంట నష్టపోతున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు తమ రక్తం చెమటతో పండించిన వరి పంటను ఐకెపి కేంద్రాలకు తరలించి రాసులుగా వేసారని, పట్టాలు కప్పినప్పటికీ భారీ వర్షాలతో గాలులు వీచి పట్టాలు ఎగిరిపోవడంతో ధాన్యం తడిసి ముద్దయిందని తెలిపారు. ఐకెపి కేంద్రాలలో సరైన వసతులు, భూమి సదుపాయాలు లేక రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తిరస్కరించడం అన్యాయం. రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడి వెంటనే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. మెచ్యూర్ పేరుతో వారాల తరబడి రైతులను కేంద్రాల్లో వేధించడం సరికాదు," అని అన్నారు.తేమ శాతాన్ని పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని, రైతులకు కనీసం పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు తమ జీవితాధారం అయిన పంటను రక్షించుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి నష్టపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. లేనిపక్షంలో రైతులు నిరసనలకు దిగే పరిస్థితి వస్తుంది," అని చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వారికి సభ్యులు వెంకట్ గౌడ్ మోతి రామ్ నాయక్ కొత్త నరసింహులు ముధం అరుణ్ కుమార్ దొడ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తెగిపడిన 11 కెవి విద్యుత్ తీగలు

**- తప్పిన పెను ప్రమాదం**

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల సుభాష్ నగర్ లో ఆదివారం ఉదయం 11 కెవి విద్యుత్ తీగ తెగిపడింది. ఆ సమయంలో రోడ్డుపై ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే స్పందించిన స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేసి తీగలను సరిచేశారు. తెగిపడిన సమయంలో ఆందోళనకు గురైన కాలనీవాసులు, అక్కడ ఎవరు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. గత ప్రభుత్వ హాయంలో ఇండ్ల పై నుంచి ప్రమాదకరంగా ఉన్న 11 కెవి విద్యుత్ తీగలను తొలగించాలని స్థానిక ఎంపీటీసీ మీనా నవీన్ రాజ్ మండలానికి విచ్చేసిన అప్పటి ఎమ్మెల్యే షకీల్ కు వినతి పత్రం అందజేయగా వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే షకీల్ తీగలను మార్చడానికి ఖర్చులు అంచనా వేసి అందజేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఖర్చులు అంచనా వేసిన విద్యుత్ శాఖ అధికారులు కొటేషన్ ను ఎమ్మెల్యేకు అందజేశారు. 11 కెవి విద్యుత్ తీగలను మార్చడానికి 11 లక్షల 71 వేల రూపాయల ప్రోసిడింగ్ ను మాజీ ఎమ్మెల్యే షకీల్ ఎంపీటీసీ మీనా నవీన్ రాజ్ కు అందజేశారు. అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా ఇచ్చిన ప్రోసీడింగ్ ను ఎమ్మెల్యే రద్దు చేశాడు. కాలనీ ఏర్పడినప్పుడు వేసిన తీగలు కావడంతో నాణ్యత మందగించింది. కోతులు స్తంభాలపైకి ఎక్కితేనే తెగిపడిపోతున్నాయని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జరగబోయే పెను ప్రమాదాలను అంచన వేసి సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## భక్తులు సహకరించాలి

**- సిఐ**

**సూర్య,భీమ్‌గల్**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన లింబాద్రి గుట్ట జాతర కి వచ్చే భక్తుల సౌకర్యార్థం వన్ వే ద్వారా వాహనాలు రాకపోకలు జరుగుతాయని కావున భక్తులు సహకరించాలని సిఐ పొన్నం సత్యనారాయణ గౌడ్ అన్నారు.ఆదివారం లింబాద్రి గుట్ట పై ఎస్సే కే.సందీప్ ,ఆలయ ధర్మకర్త పార్థసారథి తో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాతర కి రాష్ట్రం నలుమూలన నుండి భక్తులు వచ్చే అవకాశం ఉందని , వాహనాల ద్వారా ట్రాఫిక్ సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున లింబాద్రి గుట్ట కి వచ్చే భక్తులు పురాణిపేట్ నుండి రావాలని,వెళ్ళేవారు లింగపూర్ చౌత్ నుండి బెజ్జోర,భీంగల్ కి వెళ్లాలని అన్నారు. జాతర సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వ సమాజ్ అధ్యక్షుడు నీలం రవి,ఉపాధ్యక్షుడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహాయంతో క్రీడా మైదానం మరమ్మత్తు పనులు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల సౌకర్యార్థం క్రీడా మైదానాన్ని దాతల సహకారంతో ఆదివారం మరమ్మత్తు పనులు చేపట్టినట్లు, పరుగు పందెం కోచ్ భరత్ రాజ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ తన సొంత నిధులతో క్రీడ మైదానాన్ని మరమ్మత్తులు చేపట్టినట్లు ఆయన వివరించారు. క్రీడాకారుల ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు

## కరెంట్ షాక్ తో రైతు మృతి

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని ఆరేడు గ్రామ శివారులో కరెంట్ షాక్ తగిలి గాండ్ల బసప్ప అనే రైతు మృతి చెందాడు. ఈ సంఘటన సమాచారం అందుకున్న నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సంఘటనా స్థలంలో మృతదేహాన్ని, సంఘటన జరిగిన తీరును ఆయన పరిశీలించి సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సై శివకుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి ఆరెడు గ్రామానికి చెందిన గాండ్ల బసప్ప ( 38) అనే వ్యక్తి ఆదివారం మధ్యాహ్నం తన వ్యవసాయ పొలం వద్ద గల మోటార్ను స్టార్ట్ చేయడానికి వెళ్ళాడు అన్నారు.నిజాంసాగర్ బ్యాక్ వాటర్ లో ఉన్న వ్యవసాయ మోటర్ నడవకపోవడంతో నీటిలో దిగి మోటార్ ను తనిఖీ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి నీటిలోనే మృతి చెందాడు అన్నారు.మోటర్ స్టార్ట్ చేయడానికి వెళ్లిన బసప్ప తిరిగి రాక పోవడంతో పొలంలోనే ఉన్న ఆయన భార్య వెళ్లి చూడగా గాండ్ల బసప్ప మృతి చెంది ఉన్నట్లు ఆయన తెలిపారు.ఈ సంఘటన ఆదివారం సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. మృతుడి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

## జూదం ఆడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు

**- లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్**

**సూర్య,లింగంపేట్**

జూదం ఆడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్ జూదరులకు హెచ్చరించారు.ఆదివారం పక్క సమాచారంతో లింగంపేట్ మండలంలోని బాణాపూర్ గ్రామ శివారులో చిత్తు బొత్తు ఆడుతున్న స్థావరంపై మెరుపు దాడి చేసి 8 మందిని అరెస్ట్ చేసారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చిత్తు బొత్తు ఆడితే ఆర్థికంగా నష్టపోయి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని వారికి సూచించారు.

## మాదకద్రవ్యాలు వద్దు క్రీడలు ముద్దు

**- సీఐ శ్రీధర్ రెడ్డి**

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నో అని చెప్పి క్రీడలకు అవును అని చెప్పండి అనే నినాదంతో వాలీబాల్ టోర్నమెంట్ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో సుమారు 20 జట్లు పాల్గొనగా ఇందులో మొదటి బహుమతి కుకునూరు గ్రామానికి రెండో బహుమతి అక్లూర్ గ్రామానికి మూడో బహుమతి పడగల్ గ్రామానికి చెందినవారు విజేతలుగా నిలిచారు. గెలుపొందిన వారికి సీఐ శ్రీధర్ రెడ్డి బహుమతులను అందజేశారు .ప్రతి యువత సన్మార్గంలో నడుచుకొని మత్తుపదార్థాలకు దూరంగా ఉండి కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలని భవిష్యత్తులో మంచి స్థానాలను సంపాదించి రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంజీవ్ పీఈటీలు క్రీడాకారులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధి కి విరాళం అందజేత

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అభివృద్ధి కోసం నిజా మాబాద్ వాసులు ఆకుల కళ్యాణ్, లావణ్య దంపతులు ఆదివారం రూ.11, 111 విరాళం అందజేశారు. దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు దంపతుల సేవాభావాన్ని ప్రశంసించి, శ్రీ నరసింహస్వామి వారి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని ఆకాంక్షించారు.

## అదృష్టం ఎవరిని వరించునో ! ఆ లక్కీ నెంబర్ ఎవరిదో !!

**సూర్య కామారెడ్డి టౌన్**

కామరెడ్డి జిల్లాలో నేడు వైన్ షాప్ లకు కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా తీయబడును. వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి జిల్లాలో 49 వైన్ షాపులో గాను 1502 అప్లికేషన్స్ రావడం జరిగింది. గత కొన్ని రోజులుగా వైల్డ్ షాప్ ల టెండర్లు రిజర్వేషన్ ప్రకారం పూర్తి చేయడం జరిగింది, సోమవారం రోజున సిరిసిల్ల రోడ్డులోని ఎల్లమ్మ ఫంక్షన్ హాల్లో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రతి వైన్స్‌కు ఒక టోకెను లాటరీ పద్ధతిలో అందరి సమక్షంలో కలెక్టర్ చేత తీయబడునని ఎక్సైజ్ సూపరింటెండె హనుమంతరావు ఒక ప్రకటనలు తెలియజేశారు. అందరూ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఎక్సైజ్ నియమ నిబంధనలు పాటించాలని తెలియజేశారు. ఆశవాహులు ఆశతో అదృష్టం ఎవరిని వరించినోని ఎదురుచూస్తున్నారు.

## కొత్త సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నేడే ప్రారంభోత్సవం

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలో నేడు సోమవారం రోజున నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయం కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర లో నూతన భవనాన్ని నిర్మించడం జరిగింది, పాత రాజంపేట లో ఉన్నటువంటి ప్రస్తుత సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సోమవారం రోజున నూతన భవనంలోకి మార్చడం జరుగుతుందని, నేడు ప్రారంభోత్సవం జరుగునని సబ్ రిజిస్ట్రార్ కృష్ణ య్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయము ప్రారంభోత్సవంకు అన్ని రంగాల వ్యాపారస్తులు స్థిరాస్తి వ్యాపారస్తులు కావాలని కోరారు.

## చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి మల్లిని రమేష్(35) అనే వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. రమేష్ మద్యానికి బానిసగా మారడంతో అతని భార్య సంవత్సరం నుండి పుట్టింటి వద్ద ఉంటుంది. ఈ క్రమంలో మద్యానికి బానిసగా మారిన రమేష్ జీవితంపై విరక్తి చెంది శనివారం రాత్రి మద్యం సేవించి గ్రామ శివారులోని ఆపారం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మృతుడికి అనిలా, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు